ప్రజాశక్తి

గురువారం 13 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మంత్రి పదవులు వరుస విజేతలకే..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లోనూ నలుగురు గెలిచారు. రాష్ట్రంలోనే ఎక్కువ ఎమ్మెల్యేలు గెలిచిన జిల్లాగా ఉంది. తర్వాత మహానాడు కార్యక్రమం ఒంగోలులో నిర్వహించారు. ఇక్కడ జిల్లా నేతలందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అక్కడ నుంచే పార్టీ బలోపేతం మొదలైంది. తర్వాత యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర సక్సెస్ అయ్యింది. ఈ కారణాల రీత్యా చంద్రబాబు జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఇక బాపట్ల జిల్లా నుంచి రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కూడా వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. బీసీ సామాజికవర్గంలో ఈయనకు ప్రాధాన్యత కల్పించారు. మంత్రిగా అవకాశం దక్కింది. ఇలా ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలలో ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయి. కేబినెట్‌లో స్థానం కోసం మరికొందరు ఎమ్మెల్యేలు కూడా ఆశ పెట్టుకున్నారు. అయితే అన్ని కోణాల్లో పరిశీలన చేసి మంత్రులను చంద్రబాబు ఎంపిక చేశారని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎమ్మెల్యేలందరూ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జిల్లా నుంచి తెలుగుదేశం, జనసేన నేతలు, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున విజయవాడకు తరలివెళ్లారు.

రారెత్తిస్తున్న టమోటా..

(మొదటిపేజీ తరువాయి)

తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నెల రోజులు ఇదే పరిస్థితి

- జి.శ్రీనివాసులు, వ్యాపారి, కొత్తపట్నం రైతు బజార్

ఉల్లిపాయలు, టమోటా ధరలు మరో నెల రోజులు ఇలానే కొనసాగనున్నాయి. అకాల వర్షాలు, ఎండలకు తోటలు నాశనం కావటం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. అయినా టమోటా, ఉల్లిపాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. రైతులు వేసిన టమోటా, ఉల్లి తోటలు ఎదిగి పంట చేతికి రావటానికి మరో నెల పడుతుంది. అప్పటివరకు ఇవే ధరలు కొనసాగనున్నాయి.

ఇక బడికి పోదాం..

(మొదటిపేజీ తరువాయి)

తెస్తున్నారు.

72 శాతం చేరిన పాఠ్య పుస్తకాలు

జిల్లాకు మొత్తం 1,93,440 కిట్లు సరఫరా కావలసి ఉండగా, ప్రస్తుతం పాఠ్యపుస్తకాలు 72 శాతం వచ్చాయి. నోట్ పుస్తకాలు 100 శాతం, బ్యాగులు 88 శాతం, బెల్ట్స్ 81 శాతం మాత్రమే మండలాలకు చేరాయి. పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారుల ద్వారా వీటిని అందించేందుకు జిల్లా విద్యా శాఖాధికారులు చర్యలు చేపట్టారు. మిగిలిన ఐటమ్స్ అన్నీ ఈ నెల 18 లోగా పాఠశాలలకు చేరే విధంగా విద్యా శాఖ చర్యలు చేపడుతోంది.

పెరిగిన స్కూల్ బ్యాగ్స్ ధరలు

పాఠశాలలు పున: ప్రారంభం కావటంతో తల్లిదండ్రులు కొత్త స్కూల్ బ్యాగ్స్‌ను పిల్లలకు కొనటం ఆనవాయితీగా మారింది. దీంతో స్కూల్స్ బ్యాగ్స్ అమ్మేవారు ధరలను 20-25 శాతం పెంచారు. పాఠశాలల పిల్లలు వాడే స్కూల్ బ్యాగ్ ధరలు గతంలో రూ.450-500 ఉండగా, నేడు 600-700లకు పెరిగాయి. కళాశాల విద్యార్థులు వాడే బ్యాగ్ ధరలు గతంలో 700-800లు ఉండగా ప్రస్తుతం మంచి బ్యాగ్ కొనాలంటే రూ.1000 వెచ్చించాల్సిందే.. పెరిగిన ధరలు తల్లిదండ్రులకు భారం కానున్నాయి.

గెలుపోటములు సహజం

ప్రజాశక్తి-గిద్దలూరు

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని భవిష్యత్ గెలుపుకోసం అవకాశంగా తీసుకుంటామని వైసిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఐవీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాధ్యం కాని హామీలు ఇవ్వడం వల్లనే టీడీపీ రాష్ట్రంలో విజయం సాధించిందని అన్నారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో 81 వేల మెజారిటీ పైచిలుకు సాధించిన గిద్దలూరులో నేడు వైసిపి అభ్యర్థి ఓటమి చెందడం బాధాకరమన్నారు. భవిష్యత్‌లో వైసిపి పుంజుకోవడం ఖాయమన్నారు. తాము ఓడినా, గెలిచినా ప్రజలతో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐవీ రెడ్డి కోరారు.

కోర్టు ప్రకటన

ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

OS NO : 3/2024

1.యడ్ల పిచ్చిరెడ్డి వగైరా ....వాదులు

వర్సెస్

1.ఉప్పలపాటి హరిప్రసాద రాజు వగైరా .....ప్రతివాదులు

To

D6) స్వర్ణ ఆనందబాబు, S/o కోటేశ్వరరావు, గద్దలగుంట, ఒంగోలు .

పై నెంబర్ కేసులో 6 వ ప్రతివాదివైన నీకు కోర్టు ద్వారా, పోస్ట్ ద్వారా దావా నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణంగా ఈ ప్రకటన ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా తే 10-07-2024ది న వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు హాజరై పై కేసును గురించి నీ ఆక్షేపణల నూ తెలియజేయవలసినది లేని యెడల పై కేసు నీ పరోక్షంలో తీర్మానింపబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 10-07-2024

ఒంగోలు

తేది : 12-06-2024

ఇట్లు

W.L.ప్రసాద్

వాదుల తరపు అడ్వకేట్,
ఒంగోలు

ప్రధానికి స్వాగతం పలికిన గౌతంరాజు

ప్రధానికి స్వాగతం పలుకుతున్న పాకనాటి గౌతంరాజు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఎన్‌డిఏ కూటమి విజయంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ఎన్‌డిఏ కూటమి నేతలైన చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని నరేంద్ర మోడికి స్వాగతం పలికేందుకు జనసేన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పాకనాటి గౌతంరాజు విమానాశ్రయానికి వెళ్లారు. నరేంద్ర మోడికి స్వాగతం పలికారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION) ::GUNTUR
I.A No: 86 / 2023 and O.S.No:378 /2023

Between:
Kamireddy Sravani .....Petitioner/ Plaintiff
AND
Guntakala Ravanamma & Others ......Respondents/ Defendants

To,
R-3/D-3: Guntakala Durga Prasad , S/o.Late Thirupathaiah, R/o.Door No. 2-45, Vemulapadu (Vil & Post), Hanumanthuni padu (Md), Prakasam Dist-523246

పై నెంబరు దావా O.S No: 378/2023 లో మరియు సదరు దావాలోని I.A No:86/2023 లో 3వ ప్రతివాది/ 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-06-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:20-06-2024

వింత రవి సంజీవ రెడ్డి,
వింత చంద్రశేఖర రెడ్డి,
పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు. సెల్: 7013267626

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 27/2021

సోమిశెట్టి ప్రసాద రావు - పిటిషనర్ / వాది

Vs

1. పద్మనాభుని సుబ్రమణ్యం, వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
R1. **పద్మనాభుని సుబ్రమణ్యం,** తండ్రి **నరసింహం,**
R2. **పద్మనాభుని వెంకట సత్య మహేంద్ర కుమార్,** తండ్రి **సుబ్రమణ్యం,**
R3. **పద్మనాభుని వెంకట మాల్యాద్రి ప్రసాద్ కుమార్,** తండ్రి **సుబ్రమణ్యం,** 9వ వార్డు, పెరుమాళ్ళు వారి వీధి, డోర్ నెం.9/295, కనిగిరి టౌన్ & నగర పంచాయత్, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. మీరు పైకోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను **తేది:26-06-2024** కి వాయిదా వేసియున్నారు. కావున ఆదినము **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: **26-06-2024**

ఇట్లు
Ch. హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

CHANGE OF NAME

I, PARAMKUSAM RAMANADH (Old Name) s/o.KRISHNAMA CHARYULU
Resident of 36-1-97, Ankammapalem,Opp Sivalayam, Ongole, Prakasam District, Andhra Pradesh.
I Have Changed my Name As
PARAMKUSAM RAMANADHA (New Name),s/o.KRISHNAMA CHARYULU
Hereafter my name is know as
PARAMKUSAM RAMANADHA (New Name),s/o.KRISHNAMA CHARYULU

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

OS NO : 674/2023

Union Bank of India -1 Tanguturu ....వాది

వర్సెస్

G.K financial services
Pro.P.Gopi Sai Krishna etc .. ప్రతివాదులు

To

D2) మారెళ్ళ సురేష్ బాబు
S/o వీరభద్ర, R/o డోర్ నెంబర్ 1-26,
M. వేములపాడు, మట్టి పాడు, సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా అనువారికి

వాది పై నెంబర్‌న మీపై దావా పరిహారములు రాబట్టుకోను నిమిత్తం మీపై దావా దాఖలు చేయగా మీకు దావా నోటీసు నిమిత్తం తేది 21-06-2024 న వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజుఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు

తేది 12-06-2024

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
అడ్వకేట్స్, సీతారాంపురం
ఒంగోలు

దావా సమను

మహారాజ శ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO.478 of 2022

బిట్వీన్ :-
కెనరా బ్యాంకు,కడవకుదురు
రి. బై యిట్స్ బ్రాంచ్ మేనేజర్ .... వాది

V/s

చీరాల ట్రేడర్స్, రి.బైయిట్స్ ప్రొప్రైటర్,
పల్లె వినయ్ బాబు వగైరా .... ప్రతి వాదులు

To
1.చీరాల ట్రేడర్స్,రి.బై యిట్స్ ప్రొప్రైటర్,
పల్లె వినయ్ బాబు S/o రూబెన్
2. పల్లె వినయ్ బాబు S/o రూబెన్
Door No : 11-88, వేటపాలెం, వేటపాలెం మండలం

పై నంబరు దావాను వాది బ్యాంకు వారు ప్రతివాదులైన మీపై ప్లయింట్ పరిహారం నిమిత్తం దాఖలు చేసినారు. సదరు దావాలో మీకు దావా సమన్లు జారీ నిమిత్తం ది :01-07-2024 వ తేదీ కి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన అక్షేపణలుండే ఎడల, సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషాలుకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ఎల్.బి.,
అడ్వకేట్ కొత్తపేట,
చీరాల - **523157.**
సెల్ : **9948320308**

CHANGE OF NAME

I, PARAMKUSAM SIREESHA (Old Name) W/o.RAMANADH,
Resident of 36-1-97, Ankammapalem,Opp Sivalayam, Ongole, Prakasam District, Andhra Pradesh.
I Have Changed my Name As
PARAMKUSAM SIRISHA (New Name), W/o.RAMANADHA
Hereafter my name is know as
PARAMKUSAM SIRISHA (New Name), W/o.RAMANADHA

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 94/2021
O.S.No. 417/2019

ది డియోసెస్ ఆఫ్ నెల్లూరు సొసైటీ, రెప్రెసెంటెడ్ బై ఇట్స్ ప్రెసిడెంట్ Rev. Dr.మోసెస్ డి ప్రకాశం. - D.H.R /వాది

వర్సెస్

1. **తాళ్లపల్లి కోటమ్మ,** వగైరా - JDRs / ప్రతివాదులు

టు,
R7. **నిడమలూరి వరమ్మ,** భర్త **కోటేశ్వర రావు,** M.నిడమనూరు గ్రామం, టంగుటూరు మండల్
R9. **తాళ్లపల్లి కొండమ్మ,** తండ్రి **పెద మాలకొండయ్య,** పోలిరెడ్డిపాలెం, కొండపి మండలం.
R13. **కళ్లగుంట బాలకోటయ్య,** తండ్రి **కోటేశ్వర రావు,** పైడిపాడు గ్రామం, జరుగుమల్లి మండలం.
R14. **కళ్లగుంట హరికృష్ణ,** తండ్రి **కోటేశ్వర రావు,** ఎన్టీఆర్ కాలనీ, కొప్పోలు, ఒంగోలు మున్సిపాలిటీ
R15. **తాళ్లపల్లి @ కళ్ళగుంట బాలకోటమ్మ,** తండ్రి **మల్లికార్జున,** పైడిపాడు గ్రామం, జరుగుమల్లి మండలం.

పై నెంబరు డిక్రీ అమలు పిటీషన్‌లో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను **తేది: 18-06-2024** కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: **18-06-2024**

ఇట్లు
Ch. హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

దావా సమను

మహారాజ శ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO.552 of 2022

బిట్వీన్ :-
సిటీ యూనియన్ బ్యాంకు,చీరాల,
రి.బై యిట్స్ బ్రాంచ్ మేనేజర్, ... వాది

V/s

పేర్ల అరుణ, వగైరా .... ప్రతివాదులు

To
1.పేర్ల అరుణ
W/o లేటు వెంకట సుబ్రహ్మణ్యేశ్వర గుప్తా,
2. పేర్ల లక్ష్మీ కుమారి W/o రాఘవయ్య,
3. పేర్ల పవన్
S/o లేటు వెంకట సుబ్రహ్మణ్యేశ్వర గుప్తా,
4. పేర్ల రాఘవ గుప్తా
S/o లేటు వెంకట సుబ్రహ్మణ్యేశ్వర గుప్తా,
Door No, 20-12-145/ 1, ఫ్రూట్స్ మార్కెట్ వద్ద, సంతబజారు, చీరాల.

పై నంబరు దావాను వాది బ్యాంకు వారు చనిపోయిన పేర్ల వెంకట సుబ్రహ్మణ్యేశ్వర గుప్తాకు వారసులైన మీ పై ప్లయింట్ పరిహారం నిమిత్తం దాఖలు చేసినారు.సదరు దావాలో మీకు దావా సమన్లు జారీ నిమిత్తం ది : 20-06-2024 వ తేదికి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన అక్షేపణలుండే ఎడల, సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషాలుకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ఎల్.బి.,
అడ్వకేట్ కొత్తపేట,
చీరాల - **523157.**
సెల్ : **9948320308**

ప్రజాశక్తి
గురువారం 13 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మంత్రి పదవులు..

వరుస విజేతలకే..

మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న డిబిఎన్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్

- ఉమ్మడి ప్రకాశంలో గొట్టిపాటి, డోలాకు అందలం
- బాపట్ల జిల్లా నుంచి అనగాని సత్యప్రసాద్‌కు అవకాశం
- ప్రమాణ స్వీకారానికి జిల్లా నుంచి భారీగా వెళ్లిన కార్యకర్తలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఊహించినట్లుగానే పార్టీలో వరుస విజేతలకు మంత్రి పదవులు దక్కాయి. ఓటమి ఎరుగని ఎమ్మెల్యేలను మంత్రి పదవులు వరించాయి. ఆశావహులు చాలా మంది ఉన్నప్పటికీ సీనియారిటీ, అనుభవం, సామాజికాంశాలను పరిగణలోకి తీసుకొని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పదవులకు ఎంపిక చేశారు. ఆయనతో పాటే మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ముందు నుంచీ అందరూ ఊహించినట్లుగానే అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రివర్గంలో అవకాశం వచ్చింది. ఆయన మార్టూరు నుంచి ఒకసారి, ఆ తర్వాత నాలుగు సార్లు అద్దంకి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటమి ఎరుగని ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ నుంచి రెండు సార్లు, వైసిపి నుంచి ఒకసారి, రెండు సార్లు తెలుగుదేశం నుంచి పోటీ చేసి గెలిచారు. పార్టీలో క్రియాశీలక నేతగా ఎదిగారు. ఇతర నియోజకవర్గాల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు సహకారం అందించారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న అధినేత చంద్రబాబు గొట్టిపాటికి అవకాశం కల్పించారు. ఆయన పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావు కూడా చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేసిన సంగతి తెలిసిందే.. ఇక కొండపి నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామికి ఎస్సీ కోటాలో మంత్రి పదవి వరించింది. అన్ని విధాలా ఈయన మంత్రి పదవికి అర్హులు. వరుసగా మూడు సార్లు గెలిచారు. దామచర్ల కుటుంబానికి విధేయునిగా ఉన్న ఈయన గెలుపునకు అన్ని రకాలుగా దామచర్ల సత్య కీలకపాత్ర పోషించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడూ డోలా వీరాంజనేయస్వామి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలోనూ తన వాణి వినిపించారు. మంచి పేరున్న ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అందరూ అనుకున్నట్లుగానే ఇప్పుడు ఆయనకు పదవి దక్కింది. అద్దంకి, కొండపి నియోజకవర్గాల్లో పార్టీ అభిమానులు కార్యకర్తలు సంబరాల్లో మునిగారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు రెండు పదవులు దక్కాయి. గతంలో జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం దక్కేది. ఇప్పుడు నేతల దక్షత, అనుభవం, సీనియారిటీ వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని రెండు పదవులు కేటాయించారు. జిల్లాలో తెలుగుదేశం నుంచి గత ▶ 2లో

ఇక బడికి పోదాం..

- నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- జిల్లాకు చేరిన 72 శాతం పాఠ్య పుస్తకాలు
- పెరిగిన స్కూల్ బ్యాగ్‌ల ధరలు
- పాఠశాలలు సమయ పాలన పాటించాలి
- డిఇఒ సుభద్ర ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవి సెలవులు అయిపోయాయి. గురువారం నుంచి బడి గంట మోగనుంది. మళ్లీ తరగతి గదులు, హోమ్ వర్క్, ట్యూషన్స్ ఇలా పిల్లలలో హంగామా మొదలుకానుంది. టెక్స్ బుక్స్, యూనిఫారం మారుతుంటాయి. ఇదంతా తల్లిదండ్రులకు పరీక్షే.. కొత్త స్కూల్ బ్యాగ్ నుంచి పుస్తకాలు, అట్టలు వేసే పనిలో తల్లిదండ్రులు బిజీగా మారతారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు స్కూల్స్ పున:ప్రారంభానికి అన్ని ఏర్పాట్లూ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సమయ పాలన పాటించాలని డిఇఒ ఆదేశించారు.

ప్రకాశం జిల్లాలో 49 రోజుల సుదీర్ఘ విరామం తరువాత పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. వాస్తవానికి ఈ నెల 12న పాఠశాలలు పున:ప్రారంభం కావాల్సి ఉండగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమా ణ స్వీకారం ఉండటం, ఈ కార్యక్ర మంలో పాల్గొనటానికి అనుమతి ఇవ్వాలని కొన్ని ఉపాధ్యాయ సం ఘాలు కోరటంతో పాఠశాలల పున:ప్రారంభాన్ని ఈనెల 13 తేదీకి వాయిదా వేశారు. ప్రకాశం జిల్లాలో ప్రైమరీ స్కూల్స్ 2020, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 353, హైస్కూళ్లు 638 మొత్తం 2991 ఉన్నాయి. ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు సుమారు 550 ఉన్నాయి. ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు అడ్మిషన్ల కోసం అన్ని ఏర్పాట్లూ చేశారు. ఇక తల్లిదండ్రులు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, బూట్లు, స్కూల్ బ్యాగ్స్ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు ధరలు నిర్ణయిం చారు. కొత్త యూనిఫారం పాఠశాలలలోనే తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి ▶ 2లో

పాఠశాలలు సమయపాలన పాటించాలి

డి.సుభద్ర, జిల్లా విద్యా శాఖాధికారి

జిల్లాలో గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావటంతో హెచ్ఎంలు, ఎంఇఒలు పాఠశాల సమయపాలన ఖచ్చితంగా పాటించాలని జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర తెలిపారు. విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్, రెమిడియల్ టీచింగ్ పై దష్టి సారించాలని సూచించారు. పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ లో అందిన ఐటమ్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్ పాఠశాలల తప్పనిసరిగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉపయోగించాలన్నారు. వారి ఎన్‌రోల్‌మెంట్ ప్రకారం ఇండెంట్ రైజ్ చేసి, ఆ ఇండెంట్‌పై అయిన ఖర్చులో ఐదు శాతం ప్రకారం డిడిలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే విద్యార్థులకు అందించి, తరగతులు జరపాలని ఆదేశించారు. ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలల సేల్ రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్నాయని, అన్ని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు తక్షణమే డిడిలు చెల్లించి సేల్ డి నుండి పాఠ్యపుస్తకాలు తెచ్చుకోవాలని డిఇఒ ఆదేశించారు.

ఘాటెక్కిన ఉల్లి

రారెత్తిస్తున్న టమోటా

- సెంచరీ దిశగా పయనం
- హాఫ్ సెంచరీ దాటిన ఉల్లి ధరలు
- లబోదిబోమంటున్న వినియోగదారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉల్లిపాయల ధరలు ఘాటెక్కాయి. ఉల్లి కోయకుండానే మహిళలకు కన్నీళ్లు తెప్పిస్తోంది. టమోటా ధర చూస్తేనే మహిళలు రారెత్తిపోతున్నారు. సెంచరీ దిశగా టమోటా ధర రాకెట్ వేగంతో దూసుకెళుతోంది. ఉల్లి పాయల ధరల హాఫ్ సెంచరీ దాటి సెంచరీ వైపు పరుగులు తీస్తోంది. కృత్రిమ కొరత కారణంగా ఉల్లి ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అకాల వర్షాలకు ఉల్లి పంట పాడవటం, టమోటా తోటలు నాశనం కావటం ధరల పెరు గుదలకు మరో కారణంగా కనిపి స్తోంది. మరో నెల రోజుల పాటు ఇవే ధరలు కొనసాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

సెంచరీ దిశగా టమోటా

పెరుగుతున్న ఎండలు, పలు జిల్లాలలో కురిసిన అకాల వర్షాలకు ఉల్లిపాయ పంట, టమోటా తోటలు నాశనం కావటం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. గత వారం క్రితం అనంతపురం, మదనపల్లి, పలమనేరులలో టమోటా తోటలు అకాల వర్షాలకు దెబ్బతిన్నాయి. నెల రోజుల క్రితం కిలో టమోటా రూ.20 ఉంటే నిత్యం పెరుగుతూ నేడు రూ.80-100 పలుకుతోంది. హోటళ్లు, రెస్టారెంట్లల్లో నిత్యం టన్నుల కొద్దీ టమోటాల వినియోగం జరుగుతోంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఇదే విధంగా వర్షాలు కురిస్తే టమోటా తోటలు మరింతగా పాడయ్యే అవకా శాలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల టమోటా పంట రావటానికి మరో 20 రోజులు పట్టే అవకాశం ఉండటంతో ధరలు కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

కృత్రిమ కొరత

ఉల్లిపాయలు 20 రోజుల క్రితం రూ.20 ఉంటే ప్రస్తుతం రూ.50కు చేరుకుంది. రోజురోజుకి ఉల్లి ధరలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అకాల వర్షాలకు ఉల్లి పంట దెబ్బతినటం ఒక కారణమైతే, ఉల్లికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఈ విషయమై పౌర సరఫరాలు, మార్కెటింగ్ అధికారులు దృష్టి సారించి ▶ 2లో

పెరుగుతున్న టమోటా ధరలు

బత్తుల కోటిరెడ్డి, రిటైల్ వ్యాపారి, ఒంగోలు మెయిన్ మార్కెట్

టమోటా ధరలు నిత్యం పెరుగుతున్నాయి. నెల రోజుల క్రితం రూ.20 ఉన్న టమోటా ధర రూ.50కు చేరుకుంది. ధరలు పెరిగినా ప్రజలు తప్పనిసరి పరిస్థితులలో టమోటాలు కొనుగోలు చేస్తున్నారు. పంట దెబ్బతినటంతో ధరలు పెరుగుతున్నాయి.

తప్పనిసరి పరిస్థితుల్లో కొంటున్నాం

డి.అలివేలు మంగమ్మ, గృహిణి

టమోటాలు, ఉల్లిపాయల ధరలు పెరుగుతున్నా తప్పనిసరి పరిస్థితులలో కొంటున్నాం. నిత్యం ఉల్లిపాయలు, టమోటాల వంటలలో వాడాల్సి రావటంతో కొనాల్సిందే..

చంద్రబాబు ప్రమాణస్వీకారానికి వెళుతున్న టిడిపి శ్రేణులు

ప్రమాణ స్వీకారానికి వెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - బాపట్ల

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరోత్సవానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో టిడిపి నాయకులు బుధవారం తరలి వెళ్లారు. గన్నవరంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ సభాస్థలికి బయలుదేరిన ఆర్టీసీ బస్సులకు టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు జెడా ఊపి ప్రారంభించారు. టిడిపి నాయకులు గిరిజరాణి, పల్లం సరోజిని, పల్లం జీవన్, టిడిపి కార్యకర్తలు వెళ్లారు.

దేశాయిపేటలో టిడిపి శ్రేణుల సంభరాలు

చంద్రబాబు ప్రమాణస్వీకారంతో పండుగ వాతావరణం

ప్రజాశక్తి - వేటపాలెం

ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. దేశాయిపేటలో తెలుగు దేశం, జనసేన కార్యకర్తలు డీజేలతో నృత్యం చేశారు. తెలుగుదేశం వర్ధిల్లాలని, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు ప్రమాణ స్వీకార ఉత్సవం వీక్షించేందుకు తెరలు ఏర్పాటు చేశారు. రావురిపేట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, చింతా రామకృష్ణారావు, వెంగళ భరత్ బాబు, మాచర్ల సాంబశివరావు, పేరిశెట్ల శ్రీహరి, సజ్జ లెనిన్ బాబు, కొవ్వూరి శివారెడ్డి, నిమ్మని వెంకట పిచ్చయ్య, బుర్ర కవిత, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాకిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ నిరంజన్

పాఠశాలలకు చేరిన విద్యా కిట్లు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేసే విద్యా కిట్లు పంపిణీ ప్రారంభమైందని ఎంఈఓలు ఎస్ నిరంజన్, డిప్రసాదరావు బుధవారం తెలిపారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బ్యాగ్, బూట్లు, సాక్సులు, బెల్టులు అందిస్తున్నామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోనే విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా పాఠ్యపుస్తకాలతోపాటు ఇతర సామాగ్రితో కిట్లను అందజే స్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లకు ఎంఎస్‌పి నుంచి పంపిణీ ప్రారంభించామని తెలిపారు. ఈ నెల 13న పాఠశాలలు ప్రారంభానికి పాఠశా లలకు పంపిణీ పూర్తవుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేస్తారని తెలిపారు.

బాపట్ల జిల్లాకు మంత్రివర్గంలో సముచిత స్థానం

- రెండు మంత్రి పదవులు కేటాయించిన చంద్రబాబు
- నాడు 1994లో మంత్రిగా గొట్టిపాటి హనుమంతరావు
- ప్రస్తుతం గొట్టిపాటి రవికుమార్‌కు అమాత్య పదవి
- ప్రమాణ స్వీకారం చేసిన అనగాని సత్యప్రసాద్

చంద్రబాబుతో గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని ఆరు శాసనసభా స్థానాల నుంచి టిడిపి అభ్యర్థులను 20 వేలకు పైగా మెజారిటీతో గెలిపించిన బాపట్ల జిల్లాకు మంత్రివర్గంలో సముచిత స్థానం లభించింది. జిల్లాలకు రెండు మంత్రి పదవులు దక్కాయి. అద్దంకి, రేపల్లే నుంచి ఘనవిజయాలు సాధించిన గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ నూతన మంత్రివర్గంలో కొలువుతీరారు. బాపట్ల జిల్లా ఏర్పడిన అనంతరం జరిగిన మొదటి ఎన్నికలో జిల్లా లోని ఆరు స్థానాలతో పాటు బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న సంతనూతలపాడు స్థానాన్ని ,బాపట్ల లోక్‌సభ స్థానాన్ని టిడిపి కైవసం చేసుకోవడం జరిగింది.

గొట్టిపాటి కుటుంబం నుంచి రెండో మంత్రి పదవి

ఈ ఎన్నికల్లో అద్దంకి నుంచి పోటీ చేసిన గొట్టిపాటి రవికుమార్ 24,890 ఓట్ల మెజారిటీతో ఐదో పర్యాయం విజయాన్ని సొంతం చేసుకుని మంత్రిగా పదవి భాధ్యతలు చేపట్టారు.రవికుమార్ పెదనాన్న అయిన గొట్టిపాటి హనుమంతరావు 1994లో మార్టూరు అసెంబ్లీ స్థానం టిడిపి మద్దతుతో స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొంది అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏర్పడిన మంత్రివర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా భాధ్యతలు చేపట్టారు.అప్పట్లో ఈ శాఖ ద్వారా ప్రభుత్వానికి మరింత ఆదాయం వచ్చేలా కృషి చేసి అందరి మన్ననలు పొందారు.తిరిగి 30ఏళ్ల అనంతరం గొట్టిపాటి కుటుంబం నుంచి రవికుమార్ మంత్రి అయ్యారు. జిల్లా రాజకీయాల్లో సీనియర్ అయిన గొట్టిపాటి రవికుమార్‌కి ఇది వరుసగా ఐదో విజయం. 2004లో మార్టూరు స్థానం నుంచి మొద టిసారి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గొట్టిపాటి విజయం సాధించారు. ఆ తరువాత 2009లో అద్దంకి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.2014లో వైసిపి తరపున, 2019, 2024లో టిడిపి తరపున వరుసగా పోటీ చేసి గెలుపొందారు. తన రాజకీయ జీవితంలో ఏ పార్టీ తరుపున పోటీ చేసినా విజయాలు సాధించిన ఏకైక ఎమ్మెల్యేగా గొట్టిపాటి నిలిచి మంత్రి పదవిని పొందారు.

అనగాని సత్యప్రసాద్ (ఫైల్)

రేపల్లె నుంచి టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన అనగాని సత్యప్రసాద్ జిల్లాలో అందరు అభ్యర్థుల కన్నా అత్యధికంగా 39,947 ఓట్ల మెజారిటీతో హాట్రిక్ విజయాన్ని సాధించి మంత్రిగా భాధ్యతలు చేపట్టారు.1970-80ల్లో కూచిన పూడి నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నిక అయి మంత్రిగా పని చేసిన అనగాని భగవంతరావు బంధువు అయిన సత్యప్రసాద్ 2009లో రాజకీయ రంగంలో కొచ్చారు.అప్పట్లో బలహీనవర్గాలకు రాష్టంలో 100 సీట్లు కేటాయించాలని టిడిపి అధినాయకత్వం నిర్ణయం తీసుకోవడంతో రేపల్లే నుంచి అనగాని పోటీచేసి ఓటమి చెందారు. అనంతరం 2014,2019, 2024లో జరిగిన ఎన్నికల్లో గెలుపొంది హాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా ఇరువురు మంత్రుల నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్న ఆశాభావంతో జిల్లా ప్రజలున్నారు.

అద్దంకి టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు

- నియోజకవర్గానికి దక్కిన గుర్తింపు

ప్రజాశక్తి - అద్దంకి

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార సభలో రాష్ట్ర మంత్రిగా అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నో ఒడిదుడు కులను ఎదుర్కొంటూ, అవరోధాలను అధిగమిస్తూ గత 25ఏళ్లుగా ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందిన గొట్టిపాటికి మంత్రి పదవి దక్కటంతో తెలుగుదేశం శ్రేణులు, ప్రజలు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 1955లో ఏర్పడినప్పటి నుండి గడిచిన 69ఏళ్ళలో ఎందరో ఉద్దండలు అద్దంకి నుండి ప్రాతినిధ్యం వహించారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. అయినప్పటికి మంత్రివర్గంలో ఇప్పటివరకు చోటు దక్కలేదు. దీంతో మొట్ట మొదటిసారి చంద్రబాబు ప్రభుత్వంలో గొట్టిపాటి రవికుమార్ ద్వారా మంత్రి పదవి అద్దంకి నియోజకవర్గానికి దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి అనేక అవకాశాలు లభిస్తాయని, అత్యధిక నిధు లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గొట్టిపాటి కుటుంబంలో గొట్టిపాటి హనుమంతరావు, గొట్టిపాటి నరసయ్య, గొట్టిపాటి రవికుమార్ ముగ్గురు శాసన సభ్యులుగా గెలుపొందారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ప్రతిష్టాత్మకమైన రాజకీయ కుటుంబంగా గుర్తింపు పొందారు. తాజా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పెదనాన్న గొట్టిపాటి హనుమంతరావు గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. గొట్టిపాటి హనుమంత రావు రాజకీయ వారసుడిగా గత ఐదు విడతలుగా ఓటమి ఎరుగని నేతగా ప్రజల ఆదరణ పొందారు. తిరిగి చంద్ర బాబు ప్రభుత్వంలోనే గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి రావడం గొట్టిపాటి కుటుంబానికి చంద్రబాబు ఇచ్చిన ప్రాధాన్యతగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దిట్ట

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ కష్టానికి చంద్రబాబు ప్రతిఫలం అందించాడని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశంలో చేరినప్పటి నుండి తనదైన శైలిలో బడుగు, బలహీన వర్గాలు, పేదలు, కార్మికులు, కూలీలు, రైతాంగ సమస్యలపై తనవంతు పోరాడుతూనే ఉన్నారు. చివరి భూముల వరకు సాగునీరు అందించేందుకు ప్రధాన సాగర్ కాలువలపై అనేక సందర్భాల్లో పరిశీలించారు. ప్రజలు శాంతియుతంగా జీవితం కొనసాగించాలనే ఆకాంక్షతోనే రాజకీయాలు చేసుకుంటూ వచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేశారు. 2004లో రాజకీయ ప్రవేశం చేసి ఇప్పటివరకు ఐదు సార్లు శాసన సభ్యునిగా అఖండ మెజార్టీతో గెలుపొందుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నేటి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఉన్న వ్యాపారాలను దెబ్బతీసింది. ఆటుపోట్లు తట్టుకొని నిత్యం ప్రజల్లోనే మమైకమై పనిచేశారు. దీని ఫలితంగానే ప్రజలు అత్యధిక మెజార్టీతో ఆయనను గెలిపించారు.

పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆనందోత్సాహాలు

గొట్టిపాటి రవికుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిసిన వెంటనే బుధవారం వేకువజాము నుండి పట్టణంలో బాణాసంచా మోతలు మారుమోగాయి. పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం, పురపాలక సంఘ కార్యాలయాలకు విద్యుత్ దీప అలంకరణలు చేశారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. సచివాలయాలలో భారీ కేకులను తెలుగుదేశం నేతలు కట్ చేసి పంపిణీ చేశారు.

టిడిపికి కంచుకోట : కొల్లి సీతయ్య

నియోజకవర్గంలో తెలుగుదేశం కంచుకోటగా ఉందని టిడిపి నాయకులు కొల్లి సీతయ్య అన్నారు. ప్రస్తుత మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలను కలుపుకొని ప్రజా జీవితంలో ఉండడంతోనే ఇంత మెజార్టీతో ప్రజలు ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం మంత్రి పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని ఆకాంక్షించారు.

సంతమాగులూరులో కేక్ కట్ చేసిన నాయకులు

పార్టీలకు అతీతంగా సేవలు : పరిటాల శ్రీనివాసరావు

పార్టీలకు అతీతంగా గొట్టిపాటి రవికుమార్ ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని తెలుగుదేశం నాయకులు పరిటాల శ్రీనివాసరావు అన్నారు. అటువంటి అరుదైన వ్యక్తికి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వడం శుభ పరిణామమని అన్నారు. సాగునీరు, తాగునీరు అందే విధంగా భవిష్యత్తులో చర్యలు తీసుకోవాలని కోరారు.

సంతమాగులూరు : స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆంధ్ర ప్రదేశ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి నాయకులు చేవూరి వాసురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి కుంచాల వీరనారాయణ, బండారు పుల్లారావు, తోడేటి కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి పైన్‌లైన్ల అనుసంధానంతో నీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని ఉప్పరపాలెంలో నూతనంగా నిర్మించిన త్రాగునీరు ట్యాంకుకు రూ1.80కోట్లతో పైప్‌లైన్ల అనుసంధాన ప్రక్రియ ప్రారంభమైందని మున్సిపల్ డిఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తన కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. మూలపాలెం జగనన్న కాలనీ, జమేదార్‌పేట, ఉప్పరపాలెం, శారదా పురి కాలనీల్లో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి పైపు లైన్ల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ తుదిదశకు చేరుకుందని అన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేసి త్రాగు నీరు అందిస్తామని అన్నారు. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు మూలపాలెం జగనన్న కాలనికి వెళ్లే రహదారి మలుపు వద్ద వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

మున్సిపల్ డిఈ శ్రీనివాసులు

ప్రవేశ పరీక్ష తేదీల్లో మార్పు

ప్రజాశక్తి - నిజాంపట్నం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్ల భర్తీకి జరగనున్న ప్రవేశ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పు జరిగినట్లు స్థానిక మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై నాగమల్లేశ్వరరావు బుధవారం తెలిపారు. 6, 8 తరగతులకు ఈనెల 20న, 7, 9 తరగతులకు ఈనెల 21న పరీక్ష జరగనుందని తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి 5:30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు గమనించాలని సూచించారు.

డాక్టర్ నుంచి మంత్రిగా..

- అంచెలంచెలుగా ఎదిగిన డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆయన ఓ సాధారణ కుటుంబంలో జన్మించాడు. కష్టపడి చదివి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌గా విధుల్లో చేరారు. నేడు డాక్టర్ సాయి రాష్ట్ర మంత్రిగా ఎదిగారు. ఆయన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.. టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం గ్రామానికి చెందిన సిద్ధాంతి డోలా కోటయ్య, సుబ్బమ్మకు ముగ్గురు మగ, ఇద్దరు ఆడ సంతానం. చివరి సంతానం డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి. ఈయన 4-12-1971 లో జన్మించాడు. 1997లో విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం కొండేపి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌గా విధులు నిర్వహించారు. కీర్తి శేషులు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులుకు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తండ్రి డోలా కోటయ్య అత్యంత సన్నిహితుడు. దామచర్ల ఆంజనేయులు 1994, 1999లో కొండపి నియోజకవర్గంలో తెలుగుదేశం తరపున పోటీ చేసి గెలుపొందారు. దేవదాయ శాఖ రాష్ట్ర మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం 2009లో కొండపి నియోజకవర్గం జనరల్ నుంచి ఎస్‌సి నియోజకవర్గంగా మార్పు చెందింది. ఈ క్రమంలో దామచర్ల ఆంజనేయులు సతీమణి దామచర్ల సక్కుబాయమ్మ సూచనల మేరకు కొండపిలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని రంగంలోకి దించారు. 2000 ఎన్నికల్లో టిడిపి తరపున డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కాంగ్రెస్‌పార్టీ నుంచి జివి. శేషు పోటీ చేశారు. జివి.శేషు 5,164 ఓట్ల తేడాతో స్వామిపై విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ లేకపోవడంతో వైసిపి రంగంలోకి తెరపైకి వచ్చింది. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైసిపి నుంచి జూపూడి ప్రభాకర్ రావు పోటీ చేశారు. డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి 5,440 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తొలసారిగా అసెంబ్లీ లోకి అడుగు పెట్టారు. ఆ సమయంలోనే టిటిడి బోర్డు మెంబర్ గా కొనసాగారు. అనంతరం 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా డాక్టర్ మాదాసి వెంకయ్య, టిడిపి అభ్యర్థిగా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పోటీ చేశారు. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి 1024 స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024 ఎన్నికల్లో వైసిపి తరపున మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, టిడిపి తరపున డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ స్వామి 24,756 ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. రాష్ట్రంలోనే మూడుసార్లు వరుసగా ఎస్‌సి నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు ఇంత వరకూ ఎవరూ లేరు. ఆ ఘనత డాక్టర్ స్వామికే దక్కింది. దామచర్ల కుటుంబం అండదండలతో డాక్టర్ స్వామి వరుస విజయాలు సాధించి. మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.

మోడీకి స్వాగతం పలుకుతున్న సత్య

మోదీని కలిసిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాన నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కలిసి అభివాదం చేసి స్వాగతం పలికారు.

సొసైటీ చైర్‌పర్సన్ రాజీనామా

ప్రజాశక్తి - మద్దిపాడు

నందిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ పూనాటి వెంకటఅప్పారావు బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. అదేవిధంగా సంఘం డైరెక్టర్లు జి. లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం.బాల చంద్రమౌళి కూడా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రలను సహకార సంఘం అధికారులకు పంపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో నామినేటెడ్ పదవులు పొందిన నేపథ్యంలో వారు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.

ట్యాంకు సరే.. తాగునీరేదీ..?

- పైపులైన్, కుళాయిలు ఏర్పాటు చేయని వైనం
- నిరుపయోగంగా సంపు
- ప్రజలకు తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఓవర్ హెడ్‌ట్యాంకు నిర్మించారు. పనులు పూర్తయినప్పటికీ ట్యాంకు ప్రారంభానికి నోచలేదు. ఫలితంగా ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 26 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారు. 2018లో ట్యాంకు నిర్మాణం పూర్తయ్యింది. అయినప్పటికీ ఐదు సంవత్సరాలుగా ప్రారంభించలేదు. ట్యాంకు వద్ద నుంచి పైప్ లైన్, కొళాయిలు ఏర్పాటు చేయలేదు. దీంతో ట్యాంకు నిరుపయోగంగా మారింది. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ట్యాంకును తమకు అప్ప చెప్పలేదని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వై. రమేష్‌ను వివరణ కోరగా ట్యాంకు, దాని ప్రక్కనే నిర్మించిన సంపును 2018లోనే పంచాయతీ అప్పగించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రామప్రసాద్ ను వివరణ కోరగా ట్యాంకును ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పంచాయతీకి అప్పగించలేదని చెప్పారు. ప్రజలు మాత్రం మినీ ట్యాంకుల వద్ద నీరు తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభానికి నోచని ఓవర్ హెడ్ ట్యాంకు ఇదే

నిరుపయోగంగా మారిన సంపు

ట్యాంకును ప్రారంభించాలి

గజ్జల కోటిరెడ్డి, ముండ్లపాడు

ట్యాంకు నిర్మాణం పూర్తయినప్పటికీ ఐదేళ్లుగా ప్రారంభించలేదు. ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్యాంకును ప్రారం భించాలి. ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చాలి.

ప్రజల దాహార్తి తీర్చుతున్న మినీ ట్యాంకు

నీటి కష్టాలు తప్పడం లేదు

పత్తిపాటి శ్రీనివాసులు, ముండ్లపాడు

ఐదేళ్ల క్రితమే గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ట్యాంకు వద్ద నుంచి గ్రామంలోకి పైపు లైన్ ఏర్పాటు చేయలేదు. కుళా యిలు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పైపులైన్, కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేసి ప్రజలు కష్టాలు తీర్చాలి.

మంత్రులకు పోతుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి- టంగుటూరు

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం తెలుగు దేశం పార్టీ కేంద్రంలో కార్యాలయంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గొట్టిపాటి రవి కుమార్ , డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, అనగాని సత్య ప్రసాద్‌ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కొండపి : కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని టిడిపి నాయకులు తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రత్యేక రూంలో టిడిపి నాయకులు స్వామిని కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు, నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, రాఘవ, పోటు శ్రీను, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మంత్రి స్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోతుల

మంత్రిగా 'అనగాని' ప్రమాణ స్వీకారం

నియోజకవర్గంలో పండుగ వాతావరణం

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజలే తన కుటుంబమని భావించి అందరివాడిగా పేరుపొందిన ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్‌కు మంత్రివర్గంలో చోటు లభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'అనగాని సత్యప్రసాద్ అను నేను' అంటూ ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ర్యాలీలు నిర్వహించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ మా అనగాని, మా మంత్రి అంటూ నినాదాలు చేశారు. ఎక్కడ చూసిన పండగ వాతావరణం కనిపించింది. ప్రజలు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. రేపల్లె శాసన సభ్యునిగా అనగాని సత్యప్రసాద్ వరుసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సొంతం చేసుకున్నారు. 2024 ఎన్నికల్లో 'అనగాని'ని ఓడించేందుకు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. అభ్యర్థి మార్పుతో వైసిపి జెండా ఎగర వేయాలని మార్చారు. అయినప్పటికీ అనగాని సత్యప్రసాద్ ధాటికి వైసిపి నిలవలేకపోయింది. ప్రజలు అనగానికి జై కొట్టి 39,947 ఓట్ల అఖండ మెజారిటీతో విజయాన్ని అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి అనగాని చేస్తున్న కృషి మంత్రివర్గంలో స్థానం కల్పించింది.

అనగాని కుటుంబ, రాజకీయ నేపథ్యం

మంత్రి అనగాని సత్య ప్రసాద్ 1972 జనవరి 10న ఉమ్మడి గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసమంతా హైదరాబాద్ నగరంలో జరిగింది. హైదరాబాదులోని అన్వర్ ఉల్-ఉలూమ్ కళాశాల్లో సైన్స్ విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ పొందారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ అప్పటి కూచినపూడి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా 1970-80లో ఎన్నికై మంత్రిగా పనిచేసిన అనగాని భగవంతరావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో అనగాని సత్యప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఎన్నికల్లో పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి వెంకటరమణరావుపై 5,945 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసి తన సమీప వైసిపి అభ్యర్థి మోపిదేవి వెంకటరమణారావుపై 13,355 ఓట్ల మెజారిటీతో తొలిసారి విజయం సాధించారు. ఆ తర్వాత 2019లో వైసిపి హవాలో కూడా సునాయాసంగా మోపిదేవి వెంకటరమణరావుపై 11,555 ఓట్ల మెజారిటీతో రెండోసారి విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయంపై దృష్టి సారించారు. రైతుల సంక్షేమం, సామాజిక న్యాయ సమస్యలపై ఆయన గళం విప్పారు. రూ.వేలకోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పరుగు పెట్టించారు. గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, ప్రధాన రహదారుల తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని పొందారు. అనగానితోనే అభివృద్ధి సాధ్యం అనే స్థాయిలో ప్రజల మన్ననలు పొంది 2024 ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. తన సమీప వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్‌పై 39,947 ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని కైవసం చేసుకుని మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. పట్టుదలచ క్రమశిక్షణ, ప్రజలకు సేవలు అదించాలనే తపన, అభివృద్ధి వైపు పరుగు పెట్టించాలనే లక్ష్యం ఆయనను ప్రజలకు చేరువ చేసింది.

బాపట్లలో ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న మహిళలు

ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష వీక్షణం

ప్రజాశక్తి - బాపట్ల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు నేరుగా వీక్షించారు. పట్టణంలో వ్యవసాయ కళాశాల, ఆర్యవైశ్య కళ్యాణ మండపం, ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఎల్ఇడి టివిలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు వీక్షించారు. నాలుగోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలనను ప్రజలు తరిమికొట్టారని పలువురు పేర్కొన్నారు. చంద్రబాబు మంచి పాలన అందిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

చంద్రబాబు ప్రమాణస్వీకారం వీక్షిస్తున్న కర్లపాలెం మహిళలు

కర్లపాలెం : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార వేడుకలను స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. పొదుపు సంఘాల మహిళలు హాజరై వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు చంద్రబాబు ఏర్పాటు చేశారని అన్నారు. మహిళా పక్షపాతి చంద్రబాబు అని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు నిర్మలానంద బాబా, ఎంపిడిఒ నేతాజీ, ఈఓపిఆర్డి ఎలిషా బాబు, ఏపిఎం శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ మోడీ శ్రీనివాసరావు, డిటి పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నాయకుల సంబరాలు

బాపట్లలో టిడిపి, జనసేన సంబరాలు

ప్రజాశక్తి - బాపట్ల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పట్టణంలోని రథం బజార్లో టిడిపిచ జనసేన నాయకులు బుధవారం సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్, తెలుగుదేశం నాయకులు నరాలశెట్టి ప్రకాశరావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నరాలశెట్టి ప్రకాశరావు మాట్లాడుతూ తెలుగుదేశం విజయంతో నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. శాసనసభ్యులుగా వేగేశన నరేంద్ర వర్మ గెలుపు టిడిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాలనలో గతం కన్నా మార్పు చూపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ, కొట్ర రామకృష్ణ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో రైతులు జాగ్రత్త

- ఆఫర్లను చూసి మోసపోవద్దు
- నాణ్యమైనవి ఎంపిక చేసుకుంటేనే మేలు
- రైతులకు వ్యవసాయాధికారుల సూచనలు

ప్రజాశక్తి - రేపల్లె

వర్షాలు కురిసి అనుకూల వాతావరణంలో సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ప్యాకెట్ల పై ఆకర్షణీయమైన ఫొటోలు, తక్కువ ధరలు, ఆఫర్లు చూసి మోసపోవద్దు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. విత్తనాల బెడద రైతులకు సవాల్‌గా మారింది. అసలు ఏవో, నకిలీ ఏవో గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కె ట్లోకి వస్తుం డటంతో రైతులు నష్టపోతున్నారు. స్థానికంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాల ని అధికారులు సూచిస్తున్నారు. నైరుతి రుతు పవనాలు ఈఏడాది జూన్‌లోనే ప్రవేశిస్తుండటతో వర్షాలు ముందుగానే కురుస్తాయని అంచనా. రుతుపవనాల గమనాన్ని ఎప్పటి కప్పుడు వాస్త సాంకేతిక సహకారంతో ప్రజలకు తెలియ జేసే వీలుంది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సహాయ కులు గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తు న్నారు. వారి నుంచి రైతులు ఎలాంటి సమాచారాన్నయినా తెలుసుకునే వీలుంది. మట్టి సారాన్ని బట్టి అనువైన రకం విత్తనాలు వేసుకోవడం ద్వారా దిగుబడులు పెంచుకో వచ్చు. ఎరు వులు, పురుగు మందుల వినియోగం తగ్గించి నాణ్యమైన పంట దిగుబడికి సాగు అనుకూలం. వర్షాలు పడితే చాలు రైతుల హడావుడి మొదలవుతుంది. విత్తనాల కోసం రైతు లు విత్తన డీలర్ల దుకాణాల వద్ద బారులు తీరుతారు.

ఎఒ వాగోలు బుష్

పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తా యి. ఆ ఆఫర్ల కోసం డీలర్లు రైతులకు విత్తనాలను అంట గడు తున్నారు. వారి మాట లు నమ్మి మోసపోవద్దు. చిన్నచిన్న జాగ్రత్తలు పాటి స్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండ వచ్చు. ఫొటో లు చూపించి, ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్ట ణాలకు కంపెనీలు రైతులను ఆశపెడు తున్నాయి. ఆర్డర్లు తీసుకు పోవడం, గ్రామాల్లో తిరుగుతూ విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం చేస్తుంటారు. వాటికి దూరంగా ఉండటం మంచిదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గుర్తింపు పొందిన దుకాణం నుంచి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేస్తేనే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందే అవకాశం ఉంటుంది. విత్తనాలు కొన్న అనంతరం దుకాణం నుంచి తప్పనిసరిగా రశీదు తీసు కోవాలి. విత్తనాలు ఏ సంస్థకు చెందినవో ప్యాకెట్పై ఉన్న లేబుల్, లాట్ నంబర్ రశీదుపై నమోదు చేసుకొని, భద్రపర్చుకోవాలి. తొలుత విత్తనాలు మొలకెత్తే శాతాన్ని ప్యాకెట్పై చూసి కొనాలి.

విత్తనాలపై అవగాహన ఉండాలి

విత్తనాలపై రైతులు అవగాహన ఉండాలి. కొన్న ప్యాకెట్లలో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతాయో చూసుకోవాలి. రసీదులు, ప్యాకెట్లను భద్రపర్చుకోవాలి. అనుమతి ఉన్న దుకాణాల్లో విత్తనాలు కొనాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో నాసిరకమా? లేదా? అనేది చూసుకోవాలి.

అనువైన విత్తనాలు ఎంచుకోవాలి : ఎఒ వాగోలు బుష్

రైతులు అందరూ ఖరీఫ్ సాగుకు సమాయత్తం అవుమన్న తరుణంలో రైతులు విత్తనం ఎంపికపై దృష్టి పెట్టాలని ఎఒ వాగోలు బుష్ సూచించారు. ఎంచుకునే విత్తనంలోనే మనం సాధించే దిగుబడి ఆధారపడి ఉంటుందని అన్నారు. అప్పుడే రైతులు ఆశించిన దిగుబడులు సాధించగలరని అన్నారు. రైతులు తమ ప్రాంతానికి అనువైన, రెండో పంటకు అనుకూలంగా ఉన్న విత్తనాలు మాత్రమే ఎంచుకోవాలని చెప్పారు. మన ప్రాంతానికి అనుకూలమైన వరి వంగడాలు బిపిటి 5204, ఎంటియు 1224, 1061, 1064, 1121, ఎన్ఎల్ఆర్ 3449, బిపిటి 3291, ఎంసిఎం 100, ఆర్ఎన్ఆర్ 15048 వరి వంగడాలు ఈ ప్రాంతంలో రైతులు ఉపయోగించుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించగలరని తెలిపారు.

నిరుపయోగంగా చెత్తసంపద కేంద్రాలు

కంపచెట్ల మధ్యలో నిరుపయోగంగా కంపోస్టు కేంద్రం

ప్రజాశక్తి - పర్చూరు

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో పాటు చెత్త నుంచి సంపద సృష్టించాలన్న ఆశయంతో టీడీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.లక్ష నిధులు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు, డంపింగ్ యార్డ్ నిరుపయోగంగా మూల పడ్డాయి. గ్రామాల్లోని చెత్తా చెదారాలను వివిధ పంచాయతీల ద్వారా పారిశుద్ధ్య కార్మికులు సేకరించి వాహనాల ద్వారా రోడ్ల మార్జిన్లో వదిలివేస్తూ చెత్త తొలగించామని అనుకుంటున్నారు. ఊరిలోని చెత్త తెచ్చి రోడ్డుపక్కన పడేసి ప్రయాణికులు, వాహన చోదకులకు సంకటంగా మార్చుతున్నారు. దీంతో ప్రధాన రోడ్డు మార్జిన్లు డంపింగ్ యార్డులను తలపించే విధంగా తయారయ్యాయి. దీనివల్ల ఆయా మార్గాల ద్వారా రాకపోకలు చేయాలన్నా వాహనదారులు కంపు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు రోడ్ల మార్జిన్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తగలబెట్టేందుకు చర్యలు లేకపోవడంతో సమస్య జటిలంగా మారుతుంది. వ్యర్థాలను తగులు పెట్టే క్రమంలో వెలువడి పొగతో ఆ మార్గాల్లో రాకపోకలు చేసే వాహనాలకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పర్చూరు నుంచి చీరాల, పర్చూరు నుంచి ఇంకొల్లు, యద్దనపూడి వెళ్లే ప్రధాన రహదారుల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మాణం చేసిన చెత్త సంపద కేంద్రాలు ముళ్ళ చెట్లు పొదలతో నిరుపయోగంగా మారాయి. కొద్దిపాటి మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకువస్తే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. ఆలనా పాలనకు నోచుకోకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పర్చూరులో గ్రామంలో మాత్రం డంపింగ్ యార్డును తాటాకుల షెడ్డుతో సరిపెట్టి మమా అనిపించారే తప్ప పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టలేదు. అడుసు మళ్లీ నాగులపాలెం, నూతలపాడు, రమణయ్యపాలెం, చెరుకూరు తదితర గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను నిర్మాణం చేశారే తప్ప వినియోగంలోకి తీసుకువచ్చిన దాఖలాలు లేవు. దీంతో ఏళ్ల తరబడి నిర్మాణం చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువచ్చి పంచాయతీలకు ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

డంపింగ్ యార్డు లేక రోడ్ల వెంట వేస్తున్న చెత్త దిబ్బలు

ప్రజాశక్తి
7
గురువారం 13 జూన్ 2024

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన

- బాపట్లలో ర్యాలీలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ శివప్రసాద్
- రేపల్లెలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ కో ఆర్డినేటర్ లక్ష్మి ప్రసన్న

బాపట్లలో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్ శివప్రసాద్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. బాలల హక్కులను హరించి వారితో పరిశ్రమలు, హెూటళ్లు, ఇతర వ్యాపార సంస్థల్లో పని చేయిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోవాలని అన్నారు. బాలలను పాఠశాలలకు పంపే విధంగా ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని అన్నారు. లాభాపేక్ష ఆశించి బాలలను కార్మికులుగా మార్చేస్తే దేశ భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు. కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి అబ్రహం, సిడిపిఓ పురుషోత్తం, లీగల్ వాలంటీర్లు రోజ్ లీనా, పి ప్రసాదరావు, నల్లమోతు శామ్యూల్ జాన్సన్, కంచర్ల రాజారావు, సిఫార్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ కొమరబత్తిన రవిప్రదీప్, బడుగు కిషోర్, మర్రిపాల నాగరాజు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : బాల కార్మిక వ్యవస్థ సంపూర్ణంగా నిర్మూలించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పి లక్ష్మి ప్రసన్న అన్నారు. ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాలల స్నేహ గ్రామాలైన పెనుమూడి, చోడాయపాలెం, పిరాట్లంక, కారుమూరు, తుమ్మల, పోటుమెరక, నల్లూరిపాలెం, విశ్వేశ్వరం గ్రామాల్లో బాల కార్మిక చట్టాలపై అవగాహన బుధవారం నిర్వహించారు. చిన్నారులు బాల్య దశలో వెట్టి చాకిరిలో మగ్గకూడదనే లక్ష్యంతో రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. బాల కార్మికులను బడిలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలల స్నేహ గ్రామాల దిశగా తీర్చిదిద్దాలంటే బాలల అందరు చక్కగా చదువుకోవాలని అన్నారు. బాల కార్మికుల నిర్మూలన సామాజిక బాధ్యతని అన్నారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిస్తామని ప్రపంచ దేశాలు అంగీకరించాయని అన్నారు. అందులో భాగంగానే 2030నాటికి బాలకార్మికులు లేని దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ పెద్ద సవాల్‌గా మారిందని అన్నారు. అత్యధిక జనాభా గలిగిన బాలల భద్రత ముప్పుకు గురవుతుందని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తంచేసిందన్నారు. బాలలకు ఇవ్వబడిన జీవించే హక్కు కాపాడాలని అన్నారు. బాలలను పనిలో పెట్టుకుంటే నేరమని, జైలు శిక్ష, జరిమానా విధిస్తారని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జూన్ 30వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని బడికి దూరంగా ఉంటున బాలలను గుర్తించి వారి తల్లి దండ్రులతో మాట్లాడి, బడికి ఎందుకు వెళ్లటం లేదో తెలుసుకొని వారి సమస్య పరిష్కరించి తిరిగి బడీలోకి పంపే విధంగా బాలల సంరక్షణ కమిటీలు చూడాలని తెలిపారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ రత్న ఏంజెల్, ఝాన్సీ రాణి, సిఎల్‌సి వాలంటీర్స్, బాలలు పాల్గొన్నారు.

రేపల్లెలో ర్యాలి నిర్వహిస్తున్న చైల్డ్‌రైట్స్‌అడ్వకసి ఫౌండేషన్

కక్ష సాధింపు లేదు.. అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని, అభివృద్ధే ఆశయంగా పనిచేస్తుందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, అనగాని సత్యప్రసాద్ ప్రమాణ స్వీకారం సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని వివిధ కూడళ్లలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజలు జూన్ 4న రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ఉన్నతమైన తీర్పు ఇచ్చారని అన్నారు. జూన్ 12న రాక్షస పాలన పూర్తిగా అంతమైందని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు ఏర్పడిన కూటమి అధికారంలోకి వచ్చి ప్రమాణ స్వీకార మహెూత్సవం వైభవంగా నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. 2009లో రాజకీయాల్లోకి

మాట్లాడుతున్న జనసేన పట్టణ అధ్యక్షులు ఆర్ మహేష్

వచ్చిన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రజలిచ్చిన తీర్పును శిరసా వహించి అభివృద్ధి లక్ష్యంగా ప్రజల పక్షాన పని చేశారని అన్నారు. 2014లో ఎమ్మెల్యేగా మొదటిసారి గెలుపొంది అభివృద్ధిని పరుగు పెట్టించారని అన్నారు. 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలు కైవసం చేసుకొని చంద్రబాబు కలసాకారం, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా హ్యాట్రిక్ విజయాన్ని సాధించి మంత్రివర్గంలో చోటు సాధించడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైలులో నిర్బంధించినప్పుడు కొందరు వైసీపీ మూక పట్టణంలోని రాజ్యలక్ష్మి సెంటర్లో టపాసులు కాల్చి తమ పైశాచిక ఆనందాన్ని వ్యక్తం చేశారని గుర్తు చేశారు. నేడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో అదే ప్రాంతంలో టపాసులు కాల్చామని తెలిపారు. చెడుపై మంచి చేసిన పోరాటంలో విజయం సాధించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని చెప్పారు. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మానవ సంబంధాలు చాటిన 'మనస్విని'

మనస్విని నాటికలో సన్నివేశం

ప్రజాశక్తి - చీరాల

డబ్బు కంటే మానవ సంబంధాలు, సామాజిక విలువలు ముఖ్యమని చాటిన మనస్విని నాటిక ప్రేక్షకులను ఎంతగానో ఆలోచింపజేసింది. స్థానిక కెజిఎం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పోలవరపు జగదీశ్వరరావు కళావేదికపై చీరాల కళాంజలి ఆధ్వర్యంలో జాతీయ నాటకోత్సవాలు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు బుధవారం ప్రదర్శించిన మనస్విని నాటిక ప్రేక్షకులను ఎంతగానో ఆలోచింపజేసింది. పండు క్రియేషన్స్ ప్రదర్శించిన పక్కింటి మొగుడు హాస్య భరిత నాటకం అలరించింది. ఈ సందర్భంగా కళాంజలి బృందం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవ విలువలను, బంధాలను మరిచిపోతూ రంగుల ప్రపంచానికి ఆకర్షితులవుతున్నారని అన్నారు. యువత డిజిటల్ మీడియాలకు బానిసలు అయ్యారని అన్నారు. మానవ సంబంధాలను చాటే ఇలాంటి నాటకాలు ప్రజలను ఎంతగానో ఆలోచింపచేస్తాయని అన్నారు. సమాజంలో జరిగే అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళ్ళకు కట్టినట్లు చూపించడమే నాటికల్లో కళాకారుల ఉద్దేశ్యానికి కళాంజలి వేదిక కల్పించిదని అన్నారు. తొలుత

నాలుగవ రోజు ఆకట్టుకుంటున్న నాటిక

ఇటీవల మరణించిన డాక్టర్ పోలవరపు వెంకటప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాంజలి ప్రతినిధులు ఏకాంబరేశ్వర బాబు, సాంబశివరావు, డాక్టర్ ఉమా మోహన్, రాధాకృష్ణ, మురళీకృష్ణ, మామిడాల రాములు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పక్కింటి మొగుడు హాస్య నాటికలో సన్నివేశం

ప్రమాణ స్వీకారం వీక్షిస్తున్న టిడిపి, జనసేన కార్యకర్తలు

ఆనందోత్సాహాల్లో టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - పర్చూరు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని స్థానిక బొమ్మల సెంటర్లో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు 100 అడుగుల ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించారు. చూపరులకు ఎట్టి అసౌకర్యం కలగకుండా నాయకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పర్చూరు ప్రధాన వీధుల్లో కేరింతలు కొడుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చారు. ఒకరినొకరు ఆనందాన్ని పంచుకున్నారు.

మేదరమెట్ల : టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆనందంతో మండలంలోని తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్‌ను మంత్రి పదవి వరించటం మరింత సంతోషకరమైన అంశమని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. ఇంతకు మించిన సంతోషం తమకు మరొకటి లేదని అన్నదానం చేశారు. బాణ సంచా పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో టీవీల ద్వారా సిఎంగా చంద్రబాబు, మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ప్రమాణ స్వీకారం వీక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

విద్యుత్ వెలుగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు

ప్రజాశక్తి - పర్చూరు

విద్యుత్ కాంతుల్లో అడుసుమల్లి సచివాలయం

మండలంలోని పర్చూరు, నాగుల పాలెం, నూతలపాడు, తిమ్మరాజు పాలెం, మడుసుమల్లి, వీరన్న పాలెం, చెరుకూరు, ఉప్పుటూరు, అన్నం బోట్లవారిపాలెం, దేవర పల్లి తదితర గ్రామాల లో టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయ కులు ఆనందాత్సాహాలతో బాణాసంచ కాల్చారు. ఊరేగింపు నిర్వహించారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గ్రామాల్లో మొక్కులు తీర్చుకున్నారు. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. మండలంలోని గ్రామ సచివాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

రామాపురంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - చీరాల

సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వచ్చిన ఓ యువకుడు అలల తాకిడికి తట్టుకోలేక మృతి చెందిన సంఘటన వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీరంలో బుధవారం జరిగింది. తాడేపల్లిగూడెంకు చెందిన గిరీష్ (21) బుధవారం ఉదయం రామాపురం సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వచ్చాడు. అయితే తీరంలో మునిగే సమయంలో అలల తాకిడికి గల్లంతయ్యాడు. కొద్దిసేపటికి అదే ప్రాంతంలోనే మృతదేహమై ఒడ్డికు చేరాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వేటపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఖరీఫ్‌కు వ్యవసాయ ప్రణాళిక సిద్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఖరీఫ్‌కు వ్యవసాయ ప్రణాళిక సిద్ధమైంది. వరుసగా రెండేళ్లుగా కరువుతో అల్లాడిన అన్నదాతలు కొండత ఆశలతో సాగుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే కొన్ని రోజులుగా అక్కడక్కడ వర్షాలు కురుస్తుండటంతో పొలాల్లో తీరిక లేకుండా రైతులు పనులు చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలకు వెళ్లి అన్ని అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఏ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందీ, ఎటువంటి ఎరువులు ఏయే సమయాల్లో వేయాలి లాంటి అంశాల్ని తెలియజేస్తున్నారు. ఇప్పటికే భూసార పరీక్షలు పూర్తవడంతో రైతుల పొలాల్లో ఏయే లోపాలు ఉన్నాయి, వాటిని ఎలా సవరించుకోవాలి అనే వివరాలు చెబుతున్నారు. అధికారులు ఆయా పొలాల్లో పంట మార్పిడిని ప్రోత్సహిస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం మండలంలో 7,719 హెక్టార్లు, పుల్లలచెరువు మండలంలో 10,173 హెక్టార్లు, త్రిపురాంతకం మండలంలో 7,980 హెక్టార్లు, పెద్దదోర్నాల మండలంలో 4,751 హెక్టార్లు, పెద్దారవీడు మండలంలో 6,305 హెక్టార్లు కలిపి మొత్తం 36,928 హెక్టార్లలో ఖరీఫ్‌లో పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు.

పొలం దున్నుతున్న దృశ్యం

ఖరీఫ్‌కు ప్రణాళికలు సిద్ధం చేశాం

కె నీరజ, ఏడీఏ, యర్రగొండపాలెం

ఖరీఫ్‌కు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశాం. వ్యవసాయ సిబ్బంది ఆయా గ్రామాలకు వెళ్లి రైతులు ఏయే పంటలు సాగు చేయాలనుకుంటున్నదీ వివరాలు సేకరించారు. వాటి ఆధారంగా ఉన్నతాధికారులకు పంపి రైతులను ఖరీఫ్‌కు సన్నద్ధం చేసేందుకు కృషి చేస్తున్నాం. విత్తనాల కోసం రైతులు ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేసుకుంటే పంపిణీ చేస్తున్నాం.